రాతి గణేశుడికి ప్రత్యేక పూజలు

శాయంపేట : రాతిరూపంలోని వర సిద్ధి వినాయకుడు

శాయంపేట, సెప్టెంబర్ 15 : రాష్ట్రంలోనే అతి పెద్ద రాతి వరసిద్ధి వినాయకుడు పెద్దకోడెపాకలో కాకతీయులు నిర్మించిన త్రికూటాలయం ప్రాంగణంలో కొలువై ఉన్నాడు. వందల ఏళ్లుగా ఇక్కడ లంబోదరుడు పూజలందుకుంటున్నాడు. వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రాతి వినాయక విగ్రహం రాష్ట్రంలోనే మొదటిదని పూజారులు చెప్పారు. హైదరాబాద్, సూర్యాపేట, వరంగల్, పరకాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి వరసిద్ధి రాతి వినాయకుడిని దర్శించుకుని పూజలు చేస్తుంటారు. సంతానం లేనివాళ్లు ఈ వినాయకుడిని పూజిస్తే సంతానభాగ్యం కలుగుతుందని పూజారి అనుదీప్‌శర్మ తెలిపారు.

మహోన్నత వ్యక్తి విశ్వేశ్వరయ్య

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా : విశ్వేశ్వరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిట్ ప్రొఫెసర్లు

హనుమకొండ/హనస్పర్తి , సెప్టెంబర్ 15 : సాంకేతిక రంగంలో విప్లవాలు సృష్టించి భారత దేశ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఇంజినీర్స్ డే (మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి) సందర్భంగా హనుమకొండలోని వరంగల్ జడ్పీ కార్యాలయంలో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈవీ శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారావు, ఏఈలు శంకరయ్య, ఇజ్జిగిరి, సంఘ నాయకులు చంద్రశేఖర్, శ్రీనివాస్‌రావు, రిటైర్డ్ ఇంజినీర్లు శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఇంజినీర్స్ డే సందర్భంగా హనుమకొండ సోషల్ మీడియా అధ్యక్షుడు కేతిడి దీపక్ రెడ్డి ఇంజినీర్లను సత్కరించారు. చింతగట్టు క్యాంపులోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. రమేశ్, కిరణ్, రాజ్‌కుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు. నిట్ పూర్వవిద్యార్థుల సంఘం వరంగల్ చాప్టర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్‌లో ఇంజినీర్స్ డే వేడుకలు నిర్వహించారు. నిట్ మాజీ ప్రొఫెసర్ పాండు రంగారావు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూర్వ విద్యార్థుల సంఘం వరంగల్ చాప్టర్ అధ్యక్షుడు ప్రొఫెసర్ పులి రవికుమార్, కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్, ప్రొఫెసర్లు ఆనంద్‌కిశోర్, వేణు, వినోద్ పాల్గొన్నారు.

జడ్పీలో విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

జాతీయ రహదారిపై గుంతల పూడ్చివేత

ఆత్మకూరు, సెప్టెంబర్ 15 : కటాక్షపురం జాతీయ రహదారిపై ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. ఈ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు వెళ్తుంటాయి. వాహనదారులు ఇబ్బందులు పడుతుండడంతో గుంతలను సీఐ సంతోశ్‌కుమార్ ఆధ్వర్యంలో వృద్ధి కంపెనీ వారి సహకారంతో ఆదివారం పూడ్చివేశారు. మాజీ సర్పంచ్ రబీయాబీ హుస్సేన్ పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై గుంతలు పూడ్చేస్తున్న దృశ్యం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME

★I, HALEEMUNNISA BEGUM (OLD NAME) R/o. H.NO.14-6-40/2, NIZAMPURA, MANDI BAZAR, WARANGAL, TELANGANA . CHANGED MY NAME AS SAJIDA HALEEMA (NEW NAME) W/o. MOHAMMED KHALIQUZZAMAN.
KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

నేడు గణేశ్ నిమజ్జనం

- గ్రేటర్‌లో 21 చెరువుల వద్ద బల్దియా ఏర్పాట్లు
- కోట చెరువులో నిమజ్జనం నిషేధం
- హనుమకొండలో 14, వరంగల్‌లో 8 చెరువులు
- అందుబాటులో క్రేన్‌లు, తెప్పలు, గజ ఈతగాళ్లు
- విద్యుత్ లైట్ల వెలుగుల్లో నిమజ్జన ప్రాంతాలు

వరంగల్, సెప్టెంబర్ 15 : వరంగల్ నగరంలో సోమవారం జరిగే గణేశ్ నిమజ్జనానికి బల్దియా అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రేటర్ కార్పొరేషన్ పరిధిలోని 22 చెరువుల వద్ద నిమజ్జనానికి సర్వం సిద్ధం చేశారు. రూ. 2కోట్లు వెచ్చించి హనుమకొండ ప్రాంతంలో 14 చెరువులు, వరంగల్‌లో 8 చెరువుల్లో గణనాథులను నిమజ్జనం చేయనున్నారు. ఈ ఏడాది కోట చెరువులో నిమజ్జనాన్ని నిషేధించారు. 28 క్రేన్లు, విద్యుత్ లైట్లు. తెప్పలు ఏర్పాటు చేశారు. ఎక్కువ సంఖ్యలో విగ్రహాల నిమజ్జనం జరిగే చిన్నవడ్డేపల్లి, ఉర్సు, బంధం చెరువు, సిద్ధేశ్వర గుండం వద్ద మూడు నుంచి నాలుగు క్రేన్లను అందుబాటులో ఉంచుతున్నారు. ప్రతి చెరువు వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. ఇప్పటికే మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కలెక్టర్లు ప్రావీణ్య, సత్య శారదాదేవీ, సీపీ అంబర్ కిశోర్ ఝూ, కమిషనర్ అశ్విని తానాజీ వాకడే నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. హనుమకొండలోని బంధం చెరువు, పద్మాక్షి గుండం, గోపాల్‌పూర్, భీమారం, వంగపహాడ్, ఎల్లాపూర్, రాంపేట్, రాంపూర్, కడిపికొండ, సోమిడి, హసన్‌పర్తి, మడికొండ, సింగారం చెరువుల్లో గణేశ్ విగ్రహాల నిమజ్జనం చేయనున్నారు. వరంగల్ ప్రాంతంలో చిన్నవడ్డేపల్లి చెరువు, ఉర్సు, బెస్తం, కట్టమల్లన్న, అగర్తల, మామునూరు, తిమ్మాపూర్ చెరువుల వద్ద అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ సారి వరంగల్ కోట చెరువలో నిమజ్జనం నిషేధించారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు నిషేధించినట్లు

సిద్ధేశ్వర గుండం వద్ద సిద్ధంగా ఉంచిన వెదురుతెప్పలు

సిద్ధేశ్వరగుండం వద్ద సిద్ధంగా ఉంచిన జేసీబీలు

అధికారులు తెలిపారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద కోట చెరువును సందర్శించి సమీప గణేశ్ మండపాల నిర్వాహకులకు చెరువులో నిమజ్జనం చేయొద్దని సూచించారు. చిన్న వడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేయాలని వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్ ఒక ప్రకటనలో కోరారు. అక్కడ అదనంగా మరో నాలుగు క్రేన్లను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. గణేశ్ విగ్రహాల నిమజ్జనానికి 28 క్రేన్లను ఏర్పాటు చేశారు. వరంగల్ ప్రాంతంలోని చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద 6, ఉర్సు చెరువు వద్ద 5, కట్టమల్లన్న చెరువు 2, బెస్తం, అగర్తల చెరువు వద్ద ఒక్కో క్రేన్‌ను ఏర్పాటు చేశారు. హనుమకొండ ప్రాంతంలోని బంధం చెరువు వద్ద 4 క్రేన్లు, సిద్ధేశ్వర గుండం (పద్మాక్షి) 3, హసన్‌పర్తి చెరువు 2, మడికొండ, భీమారం చెరువు వద్ద ఒక్కో క్రేన్, వెదురు బొంగులతో చేసిన తెప్పలను నిమజ్జనం కోసం అందుబాటులో ఉంచారు. గ్రేటర్ కార్పొషన్ అధికారులకు ప్రత్యేకంగా నిమజ్జన విధులను వేస్తూ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ఉత్తర్వులు జారీ చేశారు. చెరువుల వద్ద డీఈ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించారు. గ్రేటర్ పరిధిలో చిన్న, పెద్ద వినాయక విగ్రహాలు సుమారు 5వేల వరకు ఏర్పాటు చేసినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి వసతి కల్పించారు. వందల సంఖ్యలో పారిశుధ్య కార్మికులకు నిమజ్జన కేంద్రాల వద్ద డ్యూటీలు వేశారు. నిమజ్జన చెరువులకు వెళ్లే రహదారుల పొడువునా లైటింగ్ ఏర్పాటు చేశారు. పోలీస్, ఇరిగేషన్ అధికారులను సమన్వయం చేసుకుంటూ విధులు నిర్వర్తించాలని ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం తెల్లవారు జాము వరకు గణేశ్ నిమజ్జనం జరిగే అవకాముంటుందని అధికారులు భావిస్తున్నారు.

వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

దామెర : మండలంలో జరిగే వినాయక నిమజ్జన ఏర్పాట్లను స్థానిక పంచాయతీ అధికారులు, సిబ్బంది ఆదివారం పూర్తి చేశారు. ఊరుగొండ పెద్దచెరువు, పులుకూర్తిలోని రంగనాయకుల చెరువు, కోగిల్వాయిలోని శనిగ చెరువుతో పాటు పసరగొండ, వెంకటాపురం, ల్యాదెళ్ల, దామెర గ్రామాల్లోని చెరువుల వద్ద సోమవారం వినాయకుల విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. సాయంత్రంలోగా నిమజ్జనం పూర్తి చేయాలని ఓగులాపురం పంచాయతీ కార్యదర్శి నరేశ్ కోరారు.

ఏసీపీ నందిరాం నాయక్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద విద్యుత్‌దీపాలు

నేడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

సీపీ అంబర్ కిశోర్ ఝూ

సుబేదారి, సెప్టెంబర్ 15 : వినాయక నిమజ్జనం సందర్భంగా సోమవారం వరంగల్ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షలు సోమవారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 17వ తేదీ తెల్లవారుజామున ఒంటి గంట వరకు ఉంటాయన్నారు. ములుగు, భూపాలపల్లి నుంచి హైదరాబాద్‌కు ఆరెపల్లి ఔటర్ రింగ్ నుంచి, ఖమ్మం నగరానికి ఔటర్ రింగ్‌రోడ్డు కరుణాపురం నుంచి మడికొండ, కడిపికొండ మీదుగా వెళ్లాలన్నారు. సిటీ లోపలికి వాహనాలను అనుమతించమన్నారు. ములుగు, పరకాల నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు పెద్దమ్మగడ్డ, కేయూసీ, అంబేద్కర్ జంక్షన్ మీదుగా హనుమకొండ బస్ స్టేషన్‌కు చేరుకోవాలని, బస్‌స్టేషన్ నుంచి ములుగు, కరీంనగర్‌కు బాలసముద్రం ఏషియన్ మాల్ మీదుగా అంబేద్కర్, కేయూసీ జంక్షన్ ద్వారా వెళ్లాలన్నారు. హనుమకొండ బస్ స్టేషన్ నుంచి ఖమ్మం, భద్రాచలానికి ఆర్టీసీ బస్సులు అదాలత్ జంక్షన్, హంటర్ రోడ్డు మీదుగా, వరంగల్ బస్ స్టేషన్ నుంచి హనుమకొండ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులను చింతల్ బ్రిడ్జి, రంగశాయిపేట, నాయుడు పెట్రోల్ పంపు, ఉర్సుగుట్ట, అదాలత్, బాలసముద్రం మీదుగా మళ్లిస్తున్నట్లు తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అంబర్ కిశోర్ ఝూ

నిమజ్జన ప్రాంతాలు

హనుమకొండ సిద్ధేశ్వర గుండంలో నిమజ్జనం చేసే 6 అడుగుల విగ్రహాలను అదాలత్, హనుమకొండ చౌరస్తా, హనుమాన్ టెంపుల్ దారిలో తీసుకురావాలని, భారీ విగ్రహాలను వరంగల్‌కోట చెరువు, చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేయాలన్నారు. ఈ ప్రాంతాలకు పెద్దమ్మగడ్డ, హనుమాన్ జంక్షన్ ద్వారా వెళ్లాలన్నారు. నిమజ్జనం తర్వాత వాహనాలు పెద్దమ్మగడ్డ, కేయూసీ జంక్షన్ మీదుగా వెళ్లాలని, ఎక్సైజ్‌కాలనీ, రెవెన్యూ కాలనీ, వడ్డేపల్లి నుంచి వచ్చే విగ్రహాలను బంధంచెరువులో నిమజ్జనం చేయాలని సూచించారు. చిన్నవడ్డేపల్లి చెరువులో నిమజ్జనం చేసేందుకు కాశీబుగ్గ, పోచమ్మమైదాన్, దేశాయిపేట మీదుగా, నిమజ్జనం తర్వాత ఎనుమాముల మార్కెట్ రోడ్డు నుంచి కాశీబుగ్గ మీదుగా వెళ్లాలని కోరారు.

అన్ని మతాల పండుగలను గౌరవించుకుందాం

ఇతర మతాలను గౌరవిస్తూ పండుగలను జరుపుకోవాలని సూచించారు. హనుమకొండలోని వరంగల్ కమిషనరేట్‌లో సీపీ సీపీ ముస్లిం మత పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమవారం మిలాద్ ఉన్ నబీ ఉత్సవాలు, వినాయక నిమజ్జనం సందర్భంగా ఎక్కడా సమస్యలు రాకుండా శాంతి యుత వాతవరణంలో పండుగలను జరుపుకోవాలని కోరారు. కాజీపేట దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తులకు మార్గ మద్యలో మంచినీరు, మజ్జిగ అందిస్తామన్నారు.

సైబర్ నిందితుడి అరెస్ట్

సుబేదారి, సెప్టెంబర్ 15 : పెట్టుబడి పేరుతో ప్రజలను మోసం చేసిన రాజస్థాన్‌కు చెందిన సైబర్ దొంగను వరంగల్ సైబర్ క్రైం పోలీసులు అరెస్ట్ చేశారు. ఆదివారం హనుమకొండలోని సీపీ ఆఫీస్ సైబర్ క్రైం కార్యాలయంలో ఏసీపీ విజయకుమార్ వివరాలు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన నిందితుడు కాలురామ్ పెట్టుబడి పేరుతో దేశవ్యాప్తంగా ప్రజల నుంచి డబ్బుల వసూళ్లకు పాల్పడ్డాడని, హనుమకొండలోని ప్రముఖ వైద్యుడిని మోసం చేసి రూ.21లక్షలు తీసుకున్నాడన్నారు. డాక్టర్ ఫిర్యాదు మేరకు విచారణ చేసి నిందితుడు కాలురామ్‌ను అరెస్ట్ చేసినట్లు సైబర్ క్రైం ఏసీపీ తెలిపారు.

కాటమయ్య రక్షణ కవచం గీత కార్మికులకు వరం

బుర్ర శ్రీనివాస్ గౌడ్

కాజీపేట, సెప్టెంబర్ 15 : కాటమయ్య రక్షణ కవచం (సేఫ్టీ మోకు) గీత కార్మికులకు వరమని కల్లు గీత కార్మిక సంఘం (కేజీకేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పట్టణంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ.. తాటి చెట్లు ఎక్కుతూ ఏడాదికి దాదాపు 600 వందల మంది ప్రమాదానికి గురవుతుండగా, అందులో 200 మంది మరణిస్తున్నారని, మరికొంత మంది శాశ్వత అంగ వైకల్యంతో మిగిలిపోతున్నారన్నారు. వారి కుటుంబాలకు ఏ ఆధారం ఉండడం లేదని, ఈ క్రమంలో బీసీ వెల్ఫేర్, ఎక్సైజ్ శాఖ గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం అందజేసి శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం గీత కార్మికులందరికీ ఈ రక్షణ కవచాన్ని అందజేస్తుందన్నారు.

చేపల వలలో చిక్కిన కొండచిలువ

వలలో చిక్కిన కొండచిలువను చూపుతున్న రైతు శ్రీనివాస్

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 15 : మండలంలోని దామెర గ్రామంలోని కుంటలో చేపల కోసం వేసిన వలలో కొండచిలువ చిక్కింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని రాజిరెడ్డి కుంట మత్తడి నుంచి చేపలు బయటకు వెళ్లకుండా మత్స్యకారులు వల వేసి ఉంచారు. ఆదివారం రైతులు అటుగా వెళ్తుండగా చేపల వలలో కొండ చిలువను గమనించారు. రైతులు చేపల వలను తీసి చూడగా కొండచిలువ మృతి చెంది ఉంది.

108లో మహిళ ప్రసవం

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 15 : మండలంలోని వంగర గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున నిండు గర్భిణీ ముజ్జిక రజితకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108కి సమాచారం అందించారు. ఆమెను హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్తుండగా, ఇప్పల్ నర్సింగాపూర్ వద్ద పండంటి ఆడ శిశువుకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది రవి తెలిపారు.

బైక్ కొనివ్వడం లేదని యువకుడి ఆత్మహత్య

సంతోష్ (ఫైల్)

దామెర, సెప్టెంబర్ 15 : తల్లిదండ్రులు బైక్ కొనివ్వడం లేదని యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నీతారాంపురం గ్రామానికి చెందిన భాషబోయిన శ్రీనివాస్-వినోద దంపతుల కుమారుడు సంతోష్(23) వరంగల్‌లో డిగ్రీ చదువుతున్నాడు. బైక్ కొనివ్వాలని తల్లిదండ్రులను కొన్ని రోజుల క్రితం అడిగాడు. వారు బైక్ కొనివ్వకపోవడంతో మానసికంగా కుంగిపోయిన సంతోష్ మనస్తాపం చెంది గత నెల 21న ఇంట్లో పురుగుల మందు తాగాడు. దీన్ని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులు చికిత్స కోసం వరంగల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు.

హీమోఫిలియాను జయించొచ్చు

రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ విజయ్‌చందర్‌రెడ్డి

మాట్లాడుతున్న డాక్టర్ పి.విజయ్‌చందర్‌రెడ్డి

హనుమకొండ, సెప్టెంబర్ 15 : జన్యు సంబంధ వ్యాధి హీమోఫిలియాను జయించొచ్చని రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్‌చందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం హనుమకొండ రెడ్‌క్రాస్ సొసైటీలో హీమోఫిలియా వరంగల్ సొసైటీ చాప్టర్ 25 ఏళ్ల వార్షికోత్సవం నిర్వహించారు. విజయ్‌చందర్‌రెడ్డితోపాటు నేషనల్ హెల్త్ మిషన్ ఎంజీఎం హాస్పిటల్ కో ఆర్డినేటర్ వైద్య గౌతమ్, వాగ్దేవి కాలేజీ ఆఫ్ ఫిజియోథెరపీ వైస్ ప్రిన్సిపాల్ చిరంజీవి, హీమోఫిలియా వరంగల్ సొసైటీ చాప్టర్ సెక్రటరీ సుమన్ కుమార్, ప్రెసిడెంట్ రమేశ్ చందర్ రావు, రెడ్ క్రాస్ సొసైటీ ఈసీ మెంబర్ పుల్లూరి వేణుగోపాల్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ హీమోఫిలియావ్యాధిగ్రస్తులు సాధారణ జీవితం గడపడం సాధ్యమన్నారు. వంద మంది వ్యాధిగ్రస్తులకు మందులు అందజేశారు. ఇంటాస్ ఫార్మా కంపెనీ ప్రతినిధి, మేనేజర్ కరుణాకర్, నోవన్ హార్డ్ డిస్క్ కంపెనీ ప్రతినిధి విజయ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ధర్మసాగర్, సెప్టెంబర్ 15: మండలంలోని ధర్మసాగర్, ముప్పారం, నారాయణగిరి, పెద్దపెండ్యాల, తాటికాయల గ్రామాల్లో కొట్టె శ్రీనివాస్, మోడెం చంద్రమౌళి, కుందెళ్ల సారయ్య, పెసరు ప్రవళిక, మొగిళిచర్ల మహేందర్, ప్రశాంత్ కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రసాద్ ఉన్నారు.

శ్వేతార్కుడికి ఛప్పన్ భోగ్‌లో భాగంగా వివిధ రకాల స్వీట్లతో ప్రత్యేక పూజలు

శ్వేతార్కుడికి ఛప్పన్ భోగ్

కాజీపేట, సెప్టెంబర్ 15: కాజీపేట పట్టణంలోని శ్వేతార్క మూల గణపతి దేవాలయంలో జరుగుతున్న గణపతి నవరాత్రి, కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఛప్పన్ భోగ్‌ను కార్యక్రమాన్ని నిర్వహించారు. గాయత్రి స్వీట్ హౌజ్ సౌజన్యంతో గణపతికి వివిధ రకాల స్వీట్లను సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఏచూరికి నివాళి అర్పిస్తున్న కార్మిక సంఘం నాయకులు

సీతారాం ఏచూరికి నివాళి

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 15 : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నివాళులర్పించారు. సీపీఎం స్థానిక కార్యాలయం వద్ద ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు, స్వరూప, స్వరూప, బోళ్ల శ్రీనివాస్, అంబాల మమత, సుమలత, షణ్ముఖం పాల్గొన్నారు.

ఇల్లు కూలిన కుటుంబానికి గ్రామస్తుల అండ

విరాళంగా రూ.25వేలు అందజేత

శాయంపేట, సెప్టెంబర్ 15: భారీ వర్షాలకు పాత ఇల్లు నేలమట్టమైంది. దీంతో ఆ పేద కుటుంబం కట్టుబట్టలతో వీధినపడింది. సాయం చేస్తారన్నకున్న అధికారులు ఎవరూ దయచూపలేదు. దీంతో తామున్నామంటూ ఆ ఊరి ప్రజలే అండగా నిలిచిన ఘటన శాయంపేట మండలం సూర్యనాయక్‌తండాలో ఆదివారం జరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తండాలోని జుర్పుల బాలు పాత ఇల్లు నేలమట్టమైంది. కుమార్తె, భార్యతో కలిసి బాలు పాత పెంకుటింట్లో ఉంటూ రోజూ కూలీ చేసుకుంటూ బతుకుతున్నారు. వానలకు తడిసిన ఇల్లు ఒక్కసారి కుప్పకూలింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇల్లు కూలడంతో ఇంట్లోని సామగ్రి, బట్టలు, ఇతర వస్తువులు అక్కరకు రాకుండా పోయాయి. వారు వేరేవారింట్లో తలదాచుకుంటున్నారు. ఉన్న ఇల్లు కూలిపోయి చేతిలో చిల్లిగవ్వ లేక అలమటిస్తున్నామని, అధికారులు సాయం చేయాలని పలుమార్లు బాలుతో పాటు గ్రామస్తులు ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.


సూర్యనాయక్‌తండాలో ఇల్లు కూలిన బాలు కుటుంబానికి ఆర్థికసాయం చేస్తున్న తండావాసులు

అయినా సాయం అందలేదని స్థానికులు చెప్పారు. ఈక్రమంలో తండాలోని యువకులు, ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామ పెద్దలు తామున్నామని అండగా నిలిచారు. తలా కొంత విరాళంగా వేసుకొని రూ.25వేలు బాలు కుటుంబానికి అందజేశారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ భూక్యా రమేశ్, మాజీ ఉప సర్పంచ్ వస్రం,మాజీ ఎంపీటీసీ రెడ్డినాయక్, సుమన్, రవీందర్, దేవ్‌సింగ్, సునీల్, భాష పాల్గొన్నారు.

నర్సరీలకే పరిమితమా!

- అధికంగా మొక్కలు అక్కడే..
- ప్లాంటేషన్‌కు వర్క్ ఐడీలు లేవట

శాయంపేట, సెప్టెంబర్ 15 : మండలంలో అధిక సంఖ్యలో మొక్కలు నర్సరీలకే పరిమితమైనట్లు ఆరోపణలున్నాయి. ప్రభుత్వం కొన్ని రోజుల పాటు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించింది. అందులో గ్రామాల్లో మొక్కలను పెద్ద సంఖ్యలో నాటాలని నిర్దేశించారు. కానీ మొక్కలు మాత్రం భారీగా నర్సరీల్లోనే ఉండడం గమనార్హం. మండలంలోని 24 పంచాయతీల్లో 10వేల చొప్పున మొక్కలను పెంచినట్లు అధికారులు చెప్పారు. పండ్లు, పూలతోపాటు అవెన్యూ ప్లాంటేషన్‌కు పలు రకాల మొక్కలను పెంచారు. ఇందుకు లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మొక్కలను మాత్రం ప్లాంటేషన్ చేయకపోవడంతో ఎక్కడివి అక్కడే ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పండ్లు, పూలు, ప్రజలకు అవసరమైన మొక్కలను ప్రతి ఇంటికి ఆరు ఇవ్వాలని నిర్ణయించారు. కానీ ఇవ్వలేదని ప్రజలు చెబుతున్నారు. అవెన్యూ, కమ్యూనిటీ, ఉపాధి హామీలో విరివిగా ప్లాంటేషన్ చేయాల్సి ఉన్నట్లు చెబుతున్నారు. ప్లాంటేషన్ చేసే మొక్కలకు వర్క్

ఆరెపల్లి నర్సరీలోనే పెరుగుతున్న మొక్కలు

ఐడీ ఇవ్వాల్సి ఉన్నది. ఉపాధి కూలీలకు వేతనం ఇవ్వాల్సి ఉంటుంది. కూలీలతో మొక్కలను నాటించాలి. రోడ్ల పక్కన మొక్కలను పడేసి, ప్లాంటేషన్ చేయని ఘటనలు జరిగాయి. ఈ విషయమై ఎంపీడీవో ఫణిచంద్ర వివరణ కోరగా, చిన్న నర్సరీల్లో 10వేలకు తక్కువే పెంచామన్నారు. అన్ని జీపీల్లో 84వేల మొక్కలు పెంచామన్నారు. 70శాతం ప్లాంటేషన్ జరిగిందని, 30శాతం వచ్చే ఏడాది కన్వర్జేషన్‌కు పెట్టామన్నారు. కొత్త వర్క్